జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట

గురువారం 31 జూలై 2025 పేజీలు : 10


## పౌష్టికాహారంలో నిర్లక్ష్యం మెనూ పాటించక పోవడంతో ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ



విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు.

## అధికారులకు చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యను తీర్చండి అంటున్న ఎమ్మెల్యే



- గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు
- మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే
- కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన
- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



# కదలని సాగు

### పెట్టుబడి పెరగగా.. హలధారి దిగులుగా

### యంత్రాలు, కూలీల కొరతతో ముందుకు కదలని సాగు

**మహబూబ్‌నగర్**

రైతులకు పెట్టుబడి తడిసి మోపెడవుతోంది. మరోవైపు సకాలంలో పంట రుణాలు దొరకడం లేదు. ఉమ్మడి జిల్లాలో సన్న, చిన్నకారు కర్షకులు పంటలేయాలంటే జడుసుకుంటున్నారు. నారుమళ్లు సిద్ధమై నెల గడిచినా కొందరు నాట్లేసుకోలేదు. ఇంకొందరు యంత్రాల కోసం యజమానుల చుట్టూ తిరుగుతున్నారు. మరికొందరు కూలీల కోసం ఎదురుచూస్తున్నారు. ఒకవైపు నారు ముదిరిపోతోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 7 లక్షల ఎకరాల్లో వరి సాగవుతోంది. ఇందులో 80 శాతం మంది యంత్రాలు, కూలీలపై ఆధారపడే నాట్లేస్తారు. మరో 20 శాతం ఎద్దుల సాయంతో పంటలు వేస్తారు. ప్రస్తుతం వరి తుకాలు నాట్లు వేసే స్థితిలో ఉన్నాయి. పెద్ద రైతులకు సొంత యంత్రాలున్నాయి. సన్నకారు కర్షకులు కిరాయి చెల్లించి సాగు చేపట్టాలి. ఒక్కో ఎకరానికి రూ.22 వేలకు పైగా పెట్టుబడి అవుతోంది. అప్పోసప్పో చేసి నాట్లు వేద్దామని ముందుకొచ్చినా కూలీలు దొరకడం లేదు. రోజుకు మహిళలకు రూ.800, పురుషులకు రూ.1,000 ఇస్తామన్నా పనులకు రావటం లేదు. కొందరు బిహార్, పశ్చిమబెంగాల్, ఒడిశా నుంచి వచ్చిన కూలీలతో నాట్లు వేయిస్తున్నారు. పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవాలంటే నూతన పద్ధతులు అవలంబించాలి. - మిగతా 2లో

# రంగసముద్రం జలాశయాన్ని పరిశీలించిన మంత్రి జూపల్లి

నాగర్ కర్నూల్ : జులై 30 ప్రజా జ్యోతి వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను పర్యాటక,సాంస్కృతిక,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు వీపనగండ్ల,చిన్నంబావి మండలాలకు సాగునీరు అందించే భీమా కెనాల్ కు నీరు విడుదల చేయడంలేదని మంత్రి జూపల్లికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి రంగసముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి విడుదలకు జాప్యం చేసిన సాగునీటి అధికారులపై మంత్రి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రిజర్వాయర్ లో నీళ్లు ఉన్నప్పటికి,అవసరాలకు అనుగుణంగా నీటిని ఎందుకు విడుదల ఎందుకు చేయలేదని నిలదీశారు. భవిష్యత్తులో ఇలాంటివి చర్యలు పునరావృతమైతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయకట్టు అవసరాలకు



నీటిని విడుదల చేయాలని,రోజువారీగా ఎంత నీటిని విడుదల చేస్తున్నారో లాగ్ బుక్ లో నమోదు చేయాలన్నారు. మంత్రి వెంట ఎస్ఇ శ్రీనివాస్ రెడ్డి, ఇఇ కేశవ రావు,డీఇలు కిరణ్ కుమార్,రాజ్ కుమార్,ఏఇఇ వినయ్ కుమార్,అక్షయ్ కుమార్ ఉన్నారు.

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఒకటవ తరగతి కి అడ్మిషన్ కోసం దరఖాస్తు చేయాలి

మహబూబ్ నగర్ జూలై 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) 2025- 26 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్స్ బేగంపేట యందు 1వ తరగతి యందు ప్రవేశానికి అర్హులైన (01) సీటు కొరకు యస్. సి కులాని కి మరియు మహబూబ్ నగర్ జిల్లాకి చెందిన బాల బాలికల నుండి దరఖాస్తులు కోరడమయినదని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు డి.సునీత ఒక ప్రకటన లో తెలిపారు. తేది 01.06.2018 మరియు 31.05.2019 ల మధ్య పుట్టిన వారయి, తల్లిదండ్రుల వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలవారికి రూ 1,50,000/- పట్టణ ప్రాంతాల వారికీ రూ. 2,00,000/-లకు మించని వారయి ఉండవలెను. దరఖాస్తులు తేది 31.07.2025 నుండి 08.08.2025 వరకు అన్ని కార్యాలయ పనిదినములలో ఉప సంచాలకులు, షెడ్యుల్డు కులాల అభివృద్ధి శాఖ(రూమ్ నెంబర్ 105), కొత్త కలెక్ట రేట్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము మహబూబ్ నగర్ యందు సమర్పించవలెను. దరఖాస్తు తో పాటుగా మీసేవ నుండి పొందిన కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఆదార్ కార్డు, మున్సిపాలిటీ లేదా రెవిన్యూ అధారిటి



జారీచేసిన పుట్టిన తేది ధ్రువపత్రాల కాపీలు గెజిటేడు అధికారి అటేస్టేషను చేసి 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు జతపరచి సమర్పించవలెను. ఇతర వివరముల కొరకు ఉప సంచాలకులు, షెడ్యుల్డు కులాల అభివృద్ధి శాఖ, కొత్త కలెక్టేట్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము మొదటి అంతస్తు రూం.నం:105, మహబూబ్ నగర్ యందు సంప్రదించగలరు.

## టీసీఎస్ లేఆఫ్స్ వేళ.. ఇన్ఫోసిస్‌లో 20 వేల ఉద్యోగాలంటూ కీలక ప్రకటన

హైదరాబాద్ : భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది కల్లా తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం అంటే దాదాపు 12,200 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు ప్రకటించింది. టీసీఎస్‌లో ఉద్యోగుల తొలగింపు వేళ దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఈ ఏడాది సుమారు 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. ఓ జాతీయ మీడియాతో ఇన్ఫీ సీఈఓ సలీల్ పరేఖ్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఇక ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 17 వేల మందికిపైగా ఉద్యోగులను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై కంపెనీ ఎక్కువగా దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే భారీగా హైరింగ్‌కు సిద్ధమవుతున్నామని సీఈఓ తెలిపారు.'ఈ ఏడాది మొదటి త్రైమాసికంలోనే 17 వేల మందికి పైగా నియమించుకున్నాం. మొత్తం 2025 సంవత్సరానికి 20 వేల మంది కాలేజ్ గ్రాడ్యుయేట్లను నియమించుకోవాలని భావిస్తున్నాం. కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ మార్పులు, తదితర రంగాల్లో ఇన్ఫోసిస్ ఇప్పటికే పెట్టుబడులు పెట్టింది. ఇప్పటివరకు సంస్థ దాదాపు 2.75 లక్షల మంది ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో డిజిటల్, ఏఐ నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చింది' అని సీఈఓ వెల్లడించారు.

## ఎపిలో మద్యం స్కామ్.. రంగారెడ్డిలో నగదు డంప్ పట్టివేత

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. అక్రమ మద్యం నగదు డంప్‌ను ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కాచారంలో నగదును ఎపి సిట్ అధికారులు పట్టుకున్నారు. సులోచన ఫార్మ్స్ గెస్ట్‌హౌజ్‌లో 12 అట్టపెట్టెల్లో దాచిన రూ.11 కోట్ల నగదును పట్టుకున్నారు. రాజ్ కసిరెడ్డి సూచనల మేరకు నగదును 12 బాక్సుల్లో ఉంచినట్లు గుర్తించారు. నిందితుడు వరుణ్ పురుషోత్తమ్ వాంగ్మూలం ఆధారంగా ఎపి సిట్ సోదాలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ కేసులో ఎ40గా వరుణ్ పురుషోత్తమ్ ఉన్నాడు. నగదు సీజ్ ఘటనలో చాణక్య, వినయ్ ప్రాతపైనా విచారణ చేస్తున్నారు. రాజ్ కెసి రెడ్డి, చాణక్య ఆదేశాల మేరకు జూన్ 2024లో వినయ్ సాయంతో వరుణ్ రూ.11 కోట్ల నగదును 12 అట్ట పెట్టెలను ఆఫీస్ ఫైళ్ల పేరుతో దాచినట్లు అధికారులు గుర్తించారు. వరుణ్ పురుషోత్తమ్ నేరాన్ని అంగీకరించి నిజాలు బయటపెట్టడంతో లిక్కర్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ మద్యం స్కామ్ లో రూ.3500 కోట్ల పైగా అక్రమాలు జరిగినట్లు అధికారులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు.

## మహబూబ్ నగర్ జిల్లాలోని చేనేత కార్మికుల రుణ మాఫీ కి ప్రతిపాదనలు పంపిన జిల్లా కమిటీ



మహబూబ్ నగర్ జూలై 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) జిల్లాలోని చేనేత కార్మికులు 2017 ఏప్రిల్ 1 నుండి మార్చి, 31, 2024 మధ్య కాలంలో తీసుకున్న చేనేత రుణాల మాఫీ కొరకు జిల్లా కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ నర్సింహ రెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా స్థాయి చేనేత కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 2017 ఏప్రిల్ నుండి మార్చి 2024 మధ్య కాలములో చేనేత రుణాలు తీసుకున్న 54 మంది చేనేత కార్మికులకు సంబంధించిన రుణాలు రూ.27,12,971 లను మాఫీ చేసేందుకు కమిటీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత శాఖ అర్ డి.డి.పద్మ, ఎ.డి బాబు, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్ర శేఖర్,నాబార్డ్ డి.డి.ఎం. షణ్ముఖ చారి, కో ఆపరేటివ్ సహకార అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ నుంచి డోన్ రైల్వే డబ్లింగ్ లైన్ కోసం భూ సేకరణ కు రైతులు సహకరించాలి అదనపు కలెక్టర్( రెవెన్యూ) ఏనుగు నరసింహారెడ్డి



మహబూబ్ నగర్ జూలై 30 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అదనపు కలెక్టర్( రెవెన్యూ) మహబూబ్ నగర్ నుంచి ధోన్ వరకు రైల్వే డబ్లింగ్ లైన్ కోసం భూ సేకరణ కు రైతులు సహకరించాలి అని అదనపు కలెక్టర్( రెవెన్యూ) ఏనుగు నరసింహారెడ్డి పేర్కొన్నారు. బుధ వారం ఏనుగు నరసింహారెడ్డి, ఆర్డివో ఇ. నవీన్, ఎ డి సర్వే కిషన్ రావు , తహసీల్దార్ (మహబూబ్ నగర్ రూరల్) బి. శ్రీనివాస్, మండల సర్వేయర్, రైల్వే ఇంజనీరింగ్ విభాగం ఈఈ, భూ సేకరణ రైల్వే సిబ్బంది తో కలిసి మహబూబ్ నగర్ నుంచి డోన్ వరకు రైల్వే డబ్లింగ్ లైన్ కోసం భూ సేకరణ కొరకు అల్లీపూర్, ధర్మాపూర్, జన్నప్పపల్లి, రామచంద్ర పురం, మాచన్ పల్లి గ్రామ లను సందర్శించి భూ సేకరణ లో భూ కోల్పోయే రైతులతో మాట్లాడటం జరిగింది. భూ సేకరణ కు రైతులు సహకరించాలని కోరారు.

## కదలని సాగు

-మొదటిపేజీ తరువాయి

కూలీలపైనే ఆధారపడకుండా చిన్నపాటి యంత్రాలు వినియోగించాలి. కలుపు నివారణకు మార్కెట్‌లో కొత్తకొత్త మందులు వచ్చాయి. సాధ్యమైనంత వరకు సొంతంగా పనులు చేసుకుంటే ఖర్చులు తగ్గుతాయి. సాగుతో పాటు పాడి, చేపల పెంపకం, కూరగాయలు పండించాలి.

# డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిది

: డిఎస్పీ.వై.మొగులయ్య

అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు

గద్వాల జూలై 30(ప్రజా జ్యోతి ప్రతినిధి):కొత్త కొత్త పోకడాలతో జరుగుతున్న సైబర్ నేరాలు,ఆన్లైన్ మోసలలో డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్త పడటం మంచిదని, అత్యాశకు పోయి విలువైన డబ్బును వృధా చేసుకోవద్దు అని డీఎస్పీ వై. మొగులయ్య ప్రజలకు సూచించారు.గట్టు మండలం లోని చిన్నోనిపల్లి గ్రామాన్ని బుధవారం డీఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో సమావేశమై వివిధ ముఖ్యమైన సైబర్ నేరాలు, లా అండ్ ఆర్డర్,డయాల్ -100,షీ టీం పై అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా డి.ఎస్పీ మాట్లాడుతూ, సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆన్లైన్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే, మహిళల రక్షణ,భద్రత కోసం రూపొందించబడిన"షీ టీమ్స్"కార్యక్రమం గురించి గ్రామస్థులకు వివరించారు. మహిళలు ధైర్యంగా తమ సమస్యలను షీ టీమ్స్ ద్వారా తెలియజేయాలని సూచించారు.



అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లు వాడాలని ప్రజలకు సూచించారు. డయల్ 100 ద్వారా వెంటనే పోలీసు సహాయం అందుతుందని, అలాగే డయల్ 1930 నంబర్ ద్వారా సైబర్ నేరాలు లేదా ఆన్లైన్ మోసలపై పిర్యాదు చేయవచ్చని వివరించారు.ఈ సమావేశం ద్వారా పోలీసు శాఖ మరియు గ్రామస్థుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడమే లక్ష్యం అన్నారు.ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు,నేరాలు కనిపించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో గట్టు ఎస్సై, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# దేవరకద్ర మునిసిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతాం..

**దేవరకద్ర జూలై 30 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో దేవరకద్ర మండల మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాల్సిన అవసరం ఉన్న అనాలోచితంగా, కమిషన్ల కక్కుర్తికి దేవరకద్ర పట్టణంలో రైల్వే బ్రిడ్జి నిర్మించి దేవరకద్ర పట్టణాన్ని రెండుగా చీల్చి దేవరకద్రను అధోగతి పాలు చేశారని గత ప్రభుత్వ తీరుపై ఎమ్మెల్యే మండిపడ్డారు. దేవరకద్ర పట్టణంలో అండర్ పాస్ నిర్మించాలని గతంలో రైల్వే అధికారులను కలిసి విజ్ఞప్తి చేశామని, నేడు ఉదయం మరోసారి రైల్వే అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఈ సందర్భంగా అధికారులు సమాధానం ఇస్తూ త్వరలో అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించిన సర్వేను పూర్తి చేస్తామని తెలియజేసినట్లు ఆయన చెప్పారు. పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజ్ ను తీసుకు రాలేదని, హాస్పిటల్ ను నిర్మించలేదని, కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, వారం రోజుల్లో కోర్టు ఇక్కడికి రాబోతుందని ఆయన అన్నారు. పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఇటీవల బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిట్ సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేశారని త్వరలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఇక్కడ ఏర్పాటు అవుతుందని, 20 కోట్ల నిధులతో దేవరకద్ర



మున్సిపాలిటీని అభివృద్ధి చేసి, దేవరకద్ర మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలు అవ్వాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అని, పేదలకు రేషన్ కార్డు ఆత్మగౌరవం లాంటిదని, అలాంటి ముఖ్యమైన రేషన్ కార్డులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో కొత్తగా 5 లక్షల ,60,000 వేల కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, 26 లక్షల మంది పేర్లను కొత్తగా రేషన్ కార్డులలో చేర్చడంతో పాటు దేశంలో ఎక్కడ లేని విధంగా ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు. పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.నిరంతరం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి మీరందరూ అండగా ఉండాలని కోరారు. తదనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.రి

## ఇందిరమ్మ ఇల్లు బిల్లు రూ.1 లక్ష రావడం నాకు చాలా సంతోషంగా ఉం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి జూలై30:నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పెదిరిపాడు గ్రామానికి 18 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో 15 ఇండ్లు నిర్మాణంలో కొనసాగుతున్నాయి. ఒక్కరికి డి. సాయిలమ్మ భర్త ఆంజిలప్ప అనే లబ్ధిదారునికి బేస్మెంట్ వరకు పూర్తయినందున ఒక్క లక్ష రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అకౌంట్ లో జమ చేయడం జరిగింది. పేదిరిపాడు గ్రామానికి చెందిన సాయిలమ్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పథకం బిల్లు లక్ష రూపాయలు వచ్చిందని తెలిసి చాలా సంతోషంగా ఉంది! ఇది చాలా మందికి సొంతింటి కలను నెరవేర్చే గొప్ప అవకాశం.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద, అర్హులైన పేదలకు సొంత స్థలం ఉంటే ఇంటి నిర్మాణం కోసం ?5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. స్థలం లేని వారికి స్థలంతో పాటు ఆర్థిక సహాయం కూడా అందిస్తారు.ఈ సహాయం నాలుగు దశల్లో లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమ అవుతుంది. పునాది,గోడలు,స్లాబ్ పూర్తయిన తర్వాత దశలవారీగా బిల్లులు చెల్లిస్తారు.

## త్వరలోనే కోర్టు ఏర్పాటు చేస్తాం..

ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర జూలై 30 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో త్వరలోనే కోర్టు ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారము మున్సిపాలిటీ కేంద్రంలో పాత ఎంపీడీవో కార్యాలయంను కోర్టు కోసం నాయకులతో కలిసి అధికారుల తో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు. గదులన్నీ కూడా పరిశీలించారు. త్వరలోనే దేవరకద్రలో కోర్టు భవనం ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమనాద్రి జన్మదినం ఘనంగా జరిపిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జూలై 30:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన సోమనాద్రి పోతురాజు ది జన్మదినం సందర్భంగా బుధవారం రోజున సోమనాద్రి ని గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోమనాద్రి స్నేహితులు,బంధువులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థుల సమస్యను తీర్చండి అంటున్న ఎమ్మెల్యే

**గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మనోధైర్యం చెప్పిన ఎమ్మెల్యే**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చేరిగిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** అధికారులకు చేతులెత్తి మొక్కుతున్న విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను తీర్చండి అంటున్న ఎమ్మెల్యే గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల కోసం విద్యార్థులు కాలినడకన గద్వాల కలెక్టరేట్ కు వెళుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే విజయుడు బుధవారం పాఠశాలను సందర్శించారు.ఎమ్మెల్యే విజయుడు గురుకుల పాఠశాలలోని సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ప్రధానంగా పురుగుల అన్నం పెడుతున్నారని ప్రతిరోజు ఉప్పు నీటిని తాగుతున్నట్లు మరుగుదొడ్ల సరిగ్గా లేకపోవడంతో వ్యవసాయ పొలాల వెంట వెళ్లి కాలకృత్యాలు తీర్చుకుంటున్నట్లు ఎమ్మెల్యే విజయుడు దృష్టికి విద్యార్థులు తీసుకొని వచ్చారు.ఈ సమస్యలను విని చలించిన ఎమ్మెల్యే విజయుడు చేతులెత్తి మొక్కుతాను విద్యార్థుల సమస్యలను త్వరగా పరిష్కరించి నాణ్యమైన విద్యను అందించాలని అధికారులను వేడుకున్నా ఎమ్మెల్యే గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు జిల్లా ఇన్చార్జి మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తానని ఎమ్మెల్యే విద్యార్థులకు హామీ ఇచ్చారు.

# రైతులు పొలాలకు వెళ్ళడానికి దారి చూయించాలి

**- జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గోపాల్ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ**



**దామరగిద్ద జూలై 30(ప్రజా జ్యోతి ):** దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి గ్రామానికి చెందిన 30 కుటుంబాల రైతులకు వాళ్ళ పొలాలకు వెళ్లడానికి ఉన్నటువంటి దారిని కొంతమంది రైతులు రాళ్లతో అడ్డువేసి రైతులను పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి గోపాల్ మాజీ ఎంపీటీసీ రామకృష్ణ మాట్లాడుతూ రైతులు వరినాట్లు వేసుకోవడానికి కూడా వెళ్లకుండా దారి లేకుండా చేసిన విషయం పై తహశీల్దార్ కు గత మూడు నెలల నుండి విన్నవించిన పాటించుకోకపోవడం అన్యాయమని అన్నారు. వెంటనే తహశీల్దార్ స్పందించి రైతులు పొలాల్లకు వెళ్ళడానికి దారి సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ కు వినతి పత్రం అందించారు. అనంతరం తహశీల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ వెంటనే సర్వేయర్ గిర్దావరిని పంపించి రిపోర్ట్ తెప్పించుకొని రైతుల సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు వెంకటేష్ రవీందర్ సతీష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు కానుకుర్తి కి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాక

**సామాజిక కార్యకర్త గవినోళ్ళ శ్రీనివాస్**



**దామరగిద్ద జూలై 30(ప్రజా జ్యోతి ):** దామరగిద్ద మండలంలోని కానుకుర్తి చుట్టూ పక్కల గ్రామాల పరిధిలోని నారాయణపేట్ – కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రభుత్వం అక్రమ భూసేకరణ చేస్తున్నందుకు రైతులు పోరాటం చేస్తున్న సందర్భంగా కానుకుర్తి రిజర్వాయర్ లో దాదాపు 800 ఎకరాలు భూములను రైతులు కోల్పోతున్నారు. మొత్తం ప్రాజెక్ట్ లో 1957 ఎకరాలు భూములను రైతులు కోల్పోతున్నారు వారందరరికి ప్రభుత్వం మెరుగైన నష్ట పరిహారం ఇవ్వాలని రైతులకు మద్దత్తుగా నేడు కానుకుర్తి గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అక్క వస్తున్నారని సామాజిక కార్యకర్త గవినోళ్ళ శ్రీనివాస్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రైతులు అందరు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## వల్లూరు గ్రామ ఆర్డీఎస్ కెనాల్ కు నీటిని వదలాలి రైతులను ఆదుకోవాలి మాజీ ఎమ్మెల్యే

**ఇరిగేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడిన సంపత్ కుమార్**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** వల్లూరు గ్రామ ఆర్డీఎస్ కెనాల్ కు నీళ్లు వదిలి రైతులను ఆదుకోవాలి అంటున్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్ నియోజకవర్గం ఎర్రవెల్లి మండలంలోని వల్లూరు గ్రామం వద్దగల ఆర్డీఎస్ కెనాల్ నీ పరిశీలించి ఆ ప్రాంత రైతులతో మాట్లాడి ఆర్డీఎస్ కాలువను అనుకొని ఉన్న పంట పొలాలకు నీరు అందకపోవడంతో వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే లిఫ్టు నుంచి నీటిని విడుదల చేసి ఆప్రాంత పంట పొలాలకు నీటిని అందించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులని ఆదేశించిన ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఎ సంపత్ కుమార్.ఈ కార్యక్రమంలోవీరి వెంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉప్పరి దొడ్డప్ప,వైస్ చైర్మెన్ కుమార్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,ట్రాన్స్పోర్ట్ అథారిటీ కమిషన్ మెంబర్ పల్లి సతీష్ రెడ్డి, జోగులాంబ దేవాలయ కమిటీ డైరెక్టర్ విశ్వనాథరెడ్డి,ఎర్రవెల్లి మండల అధ్యక్షుడు పుటాన్ దొడ్డి వెంకటేష్, మరియు నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సు దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జులై 30 (ప్రజా జ్యోతి):** భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఆత్మకూరు మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రెవెన్యూ సదస్సు సందర్భంగా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పై తహసిల్దార్, డి.టి ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారు? ఎంతమందికి నోటీసులు జారి చేశారనీ, ఎన్ని పరిష్కరించారనీ మిగిలిన దరఖాస్తుల పై తీసుకున్న చర్యలు ఏంటని ప్రశ్నించారు. నోటీసులు జారి చేయాల్సిన వారికి త్వరగా నోటీసులు పంపించాలని అదేవిధంగా కలెక్టర్ లాగిన్ కు పంపించాల్సినవి సైతం త్వరగా పంపించాలని సూచించారు. భూభారతి దరఖాస్తులు పరిష్కరించడంలో వేగం పెంచాలని ఆదేశించారు. తహసిల్దార్ చాంద్ పాషా, డి.టి ఉన్నారు.

# ప్రతి పేదవాని కళ నెరవేరబోతుంది ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం ద్వారా

కాంగ్రెస్ ప్రభుత్వంలో

ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30:** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేదవాని కళ నెరవేరబోతుంది.కాంగ్రెస్ ప్రభుత్వంలో బుధవారం అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం కోయిల్ దీన్నే గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ, సంపత్ కుమార్ ఈ రాష్ట్రములో గడిచిన పదేళ్ల టిఆర్ఎస్ పరిపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇందిరమ్మ ఇళ్ళను అర్హుడైన ప్రతి పేదవానికి అందజేసిందని, పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే ప్రజాపాలన యొక్క ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసింది ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయడమే కాకుండా వెంట వెంటనే వారి ఖాతాలలో నగదు డబ్బులు జమ చేయడం జరుగుతుందని, ప్రజలు తెలపడం జరిగింది అందుకు లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంపత్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంకల నాగరాజు, కోయిల్ దీన్నేకాంగ్రెస్ నాయకులు శశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నది పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ హెచ్చరిక



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 30 (ప్రజా జ్యోతి):** కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు నారాయణపూర్ డ్యాం 25 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసినందున కృష్ణా నది ఉదృతంగా ప్రవహిస్తుండడంతో నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని కృష్ణా మండలం కృష్ణానది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కృష్ణ ఎస్సై ఎస్ఎం నవీద్ తెలిపారు. బుధవారం ఉదయం కృష్ణ ఎస్సై కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున నది పరివాహక ప్రాంతాలైన కృష్ణ మండలం, గుర్జాల్, హిందూపూర్,వాసు నగర్, ముడుమల్ మొదలగు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరు కూడా నదిలో చేపలు పట్టేందుకు వెళ్లవద్దని, నది పక్కన ఉన్న పంట పొలాల రైతులు పొలం పనులకు, పశువులను మేపడానికి వెళ్లరాదని, పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి, సెల్ఫీ ఫోటోలు దిగడానికి వెళ్లరాదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో సంబంధిత పోలీసు అధికారులకు లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

# ఎరువులను నిర్దేశించిన ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- ఘనపురంలో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి ప్రతినిధి, జులై 30 (ప్రజా జ్యోతి):** బుధవారం ఖిల్లా ఘనపూర్ మండలకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణల్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల బయట రాసిపెట్టిన ఎరువు నిలువలను షాపు, గోదాములో ఉన్న నిలువలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎరువుల బస్తాల్ని ఎంఆర్పీ ధరల కన్నా అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని అన్నారు. ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, ధరలను పర్యవేక్షించాలని కలెక్టర్ వ్యవసాయధికారికి సూచించారు. రైతులకు అవసరమైన మేరకు మాత్రమే ఎరువులు ఇవ్వాలని, అవసరానికి మించి ఎరువులు ఇచ్చి లేదా కృత్రిమ కొరత సృష్టిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని ఎరువుల దుకాణాల బయట నిలువ, ధరల సూచిక బోర్డు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఎపి, యూరియా, జిప్సం వంటి ఎరువుల నిల్వలను పరిశీలించారు. అమ్మిన ప్రతి ఎరువు బస్తా పూర్తి వివరాలు రికార్డులో ఎంట్రీ చేయాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు సమయానికి విధులలో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పీహెచ్ సి లో ఈడిడి రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ ప్రసవాలపై ఆరా తీశారు. గర్భిణీలకు పౌష్టికహారాంపై అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణుల ఎ. ఎన్.సి పరీక్షలు సకాలంలో నిర్వహించి సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ముందు ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని ఎంపీడీవోకు సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు లక్షణాలతో వచ్చే రోగులకు తప్పనిసరిగా రక్త పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా వంటివి పాజిటివ్ రిపోర్టు వస్తె ఎలిజా పరీక్షలకు టి హబ్ కు రక్త నమూనా పంపించాలని ఆదేశించారు. పాము, కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వైద్యులు సమయపాలన పాటించి రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు. అనంతరం ఖిల్లాఘన్పూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ సుగుణ, ఎంపీడీవో, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కోసం పేదల ధర్నా,

కొప్పునూరు. గ్రామంలో

ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేదాకా ఆందోళన.చేస్తశీ..

**పార్టీలకు అతీతంగా కొప్పునూరు ఎస్సీ కాలనీ లో శాంతియుత నిరసన కార్యక్రమం నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్**



**చిన్నంబావి, జులై 30 (ప్రజా జ్యోతి)** చిన్నంబావి మండలం. కొప్పునూరు గ్రామంలో.అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ. బీఎస్పీ. నాయకులు మునిస్వామి ఆధ్వర్యంలో కొప్పునూరు గ్రామంలో బుధవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీలకు అతీతంగా బీఎస్పీ. నాయకులు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురుచూస్తున్నా.. వారికి పార్టీ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటు.ఇందిరమ్మ ఇండ్ల లిస్టును అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లో తయారు చేస్తున్న వైనం.సొంత మండలంలో నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వని మంత్రి అనుచరులు .కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఇండ్లు ఇస్తామని చెప్పడం అధికార పార్టీ నాయకుల అహంకారానికి నిండు నిదర్శనం.ఇందిరమ్మ ఇండ్ల లిస్టును ప్రజల ముందు పెట్టాలని అలాగే తయారు చేసిన లిస్టును వెంటనే రద్దుచేసి, నిజమైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలని సూచన.ప్రజాపాలన పేరుతో ప్రజలను వంచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఇందిరమ్మ కమిటీల పేరుతో అధికార పార్టీ నాయకుల ఇళ్లల్లో ఇందిరమ్మ ఇండ్ల లిస్టును తయారు చేయడమేనా ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం అంటే.అధికారులు నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు కొప్పునూరు లో నిరసన కార్యక్రమాలు ఆగవు అని అన్నారు ఈ యొక్క నిరసన కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా నిజమైన లబ్ధిదారులు పాల్గొన్నారు

# కొత్తపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల చెక్కుల పంపిణీ

అల్లిపూర్ గ్రామానికి చెందిన 80 నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన రమేష్ రెడ్డి



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై30:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల మధ్యతరగతి కుటుంబాల కోసం ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు అని నూతన పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది.ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లక్ష రూపాయల చెక్కును అందించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని అలాగే అల్లిపూర్ గ్రామానికి చెందిన 80 నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,గోపాల్, ఆయా గ్రామాల నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంలో నిర్లక్ష్యం మెనూ పాటించక పోవడంతో ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ



:జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్



**గద్వాల జూలై30(ప్రజా జ్యోతి ప్రతినిధి):**విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని గోనుపాడు గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఇప్పటి నుండే ఇష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా వారి హాజరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధతో చదువుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజన తనిఖీలో మెనూ ప్రకారం భోజనం అందించకపోవడంతో, ప్రధానోపాధ్యాయురాలికి మెమో జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే వినియోగించాలన్నారు. వంటశాల ప్రదేశం, వంట పాత్రలు ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, రుచికరమైన ఆహారం, ఆరోగ్యం అందించాలని, ఇట్టి విషయంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు.యుడైస్ ఎంట్రీలు సమయానికి అప్‌డేట్ చేయాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవి ఉద్యోగులకు పని భారం తగ్గించాలి

-కనీసం వేతనం 26 వేలు ఇవ్వాలి
-టి.యు.సి.ఐ డిమాండ్



**నాగర్ కర్నూల్ : జూలై 30 ప్రజా జ్యోతి** కేజీబీవి ఉద్యోగులకు పనిభారం తగ్గించాలని హాస్పిటల్ అవుట్ సింగ్ ఉద్యోగుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలి ట్రేడ్ యూని యన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ)నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.జిల్లాలో పనిచేస్తున్న కార్మికులకు 26 వేల వేతనం ఇస్తూ పని గంటల పెంపుజీవోను వెంటనే ప్రభుత్వం రద్దుచేయాలని, ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నాలుగునెలల పెండింగ్ వేతనాలను విడుదల చేసి వారి విద్యార్హతలకు అనుగుణంగా 19,500 జీతాలు ఇవ్వాలని,రైస్ మిల్లులలో పని చేసే కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి మెడికల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పని భారాన్ని తగ్గించాలని, నాలుగు వారాంతపు సెలవులు, 20 సీఎల్స్ ను అమలు చేయాలని,జీతాలు పెంచాలని డిమాండ్ చేసిన అనంతరం కలెక్టరేట్ ఏవో.కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన టి.యు.సి.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్. ఎల్ పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి పి. అరుణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్సోర్స్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి పెరుగుతున్న ధరలకనుగుణంగా జీతాలు 26,000 చెల్లించి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేసి, మెడికల్, పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నాలుగు నుండి ఐదు నెలల పాటు కార్మికులకు జీతాలు చెల్లించకుండా ఉంటే వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు.కలెక్టర్ జోక్యం చేసుకొని గవర్నమెంట్ హాస్పిటల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి 5 నెలల వేతన బకాయిలను చెల్లించే విధంగా చర్యలు తీసుకొని వారి విద్యార్హతలకు అనుగుణంగా 19,500 పైన జీతాలివ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీస వేతనాలజీవోలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రైస్ మిల్ కార్మికులకు ఆరోగ్య భద్రత జీవన భద్రత కల్పించాలని హెల్త్ ఇన్సూరెన్స్ ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.యు.సి.ఐ. రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు, సాయిబాబా, నరసింహ, జిల్లా నాయకులు వర్మ, శ్రీనివాస్, వెంకటేష్, సురేష్,సైదులు. జిల్లా కేజీబీవీ నాయకులు అలివేలు, శివలీల, జంగమ్మ, శారదా, బంగారమ్మ,అంజలి, నీలమ్మ పాల్గొన్నారు.

## జడ్చర్ల మహబూబ్ నగర్ బైపాస్ రోడ్డు మంజూరు కేంద్రమంత్రికి ఎంపీ ఎమ్మెల్యేల వినతి



-సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి
-275 కోట్ల నిధులతో బైపాస్ త్వరలోనే ఉత్తర్వులు..?
-మాచారం నుండి బైపాస్ ఏర్పాటుకు సన్నాహాలు
-జడ్చర్లకు తొలగి పోనున్న ట్రాఫిక్ కష్టాలు

**జడ్చర్ల : జూలై 30 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల మహబూబ్ నగర్ కు బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని మహబూబ్ నగర్ ఎంపీడీకే అరుణ తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధవారం న్యూ ఢిల్లీలో కేంద్రం కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ ఘట్కారిని వారి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మహబూబ్ నగర్ మీదుగా వెళ్లే 167 జాతీయ రహదారి నుంచి జాతీయ రహదారి 44 ని మాచారం వద్ద కలుపుతూ తిరిగి 167వ జాతీయ రహదారి కల్వకుర్తి రోడ్డుకు అనుసంధానం అయ్యేలా జడ్చర్ల టు బైపాస్ రోడ్డు నిర్మించాలని కోరారు. ప్రస్తుతం మహబూబ్ నగర్ జడ్చర్లలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని జడ్చర్ల బైపాస్ పూర్తి అయితే ఈ రెండు నగరాలలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోతాయని రెండు నగరాల అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని వారు కేంద్రం మందికి వివరించారు ఎంపీ ఎమ్మెల్యేల ప్రతిపాదనలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారి వచ్చే బడ్జెట్లో కేటాయింపులు చేస్తామని హామీ ఇచ్చారు జోన్ స్టడీ చేసి డి పి ఆర్ డిజిటల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు ప్రస్తుతం ఈ బైపాస్ నిర్మాణానికి 275 కోట్లు నిధులు కావచ్చని అతి త్వరలోనే బైపాస్ నిర్మాణానికి ఉత్తర్వులతో పాటు నిధులు కూడా మంజూరు అయ్యే అవకాశం ఉందని ఎంపీ డీకే అరుణ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాసరెడ్డి ,జనంపల్లి అనిరుద్ రెడ్డి,లు తెలిపారు బైపాస్ నిర్మాణానికి సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ ఘట్కారికి ఎంపీ, ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కె ఇందిరమ్మ ఇండ్లు...?



**చిన్నం బావి మండలం 30 7 2025 ప్రజా జ్యోతి** కొప్పునూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం పార్టీలకు అతీతంగా శాంతియుత నిరసన చేపట్టారు .ఎస్సీ కాలనీలో నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని పార్టీ మారుతేనే ఇండ్లు ఇస్తామని అధికార పార్టీ నాయకులు బహిరంగనే చెపుతున్నారు . నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు . ఇందిరామ్మ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారని బి ఎస్ పి పార్టీ నాయకులు మునుస్వామి అన్నారు. ఇంతకుముందు ఇచ్చిన లిస్టులను రద్దు చేస్తూ కొత్త లిస్టును తయారుచేసి నిజమైన లబ్ధిదారులకు ఇవ్వాలని కోరారు మంత్రి జూపల్లి కృష్ణారావు సొంత మండలంలో ఇలా ఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేవరకు శాంతియుత ధర్నా రోజు చేస్తామని పార్టీలకతీతంగా ఈరోజు ఎస్సీ కాలనీలో రోడ్డు మీద కూర్చొని నిరసన తెలియజేశారు నిజానికి ఇక్కడ అన్ని పార్టీల వారు ఉన్నారు.

# గ్రామ గ్రామాన రేషన్ కార్డుల జాతర

- ఒకే రోజు 22968 రేషన్ కార్డుల పంపిణీ
- పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్
- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యం
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, జులై 30 (ప్రజా జ్యోతి):** వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, వనపర్తి మున్సిపాలిటీ, వనపర్తి మండలాలకు సంబంధించి బుధవారం 22968 రేషన్ కార్డులను లబ్ధిదారులకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అందజేశారు. పెద్దమందడి మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గారు 4843 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అదేవిధంగా వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి పట్టణంలోని ఎంబి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో 14635 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల బీ ఆర్ ఎస్ పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు మంజూరు చేసిన పాపాన పోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల పంపిణీతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ గ్రామాన వందల వేల సంఖ్యలో కొత్త రేషన్ కార్డులు మంజూరు అవ్వడంతో నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం నేడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం, రేషన్ కార్డుల పంపిణీతో నిరుపేదలు గ్రామాలలో ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. వనపర్తి నియోజకవర్గం లో నాయకులు తనతో అభివృద్ధితో పోటీపడాలని అనవసరమైన విమర్శలు చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులు వనపర్తి లో కొనసాగుతున్నాయన్నారు. దాదాపు మరో 300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను త్వరలోనే చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో గత 40 సంవత్సరాలలో లేని నికృష్ట పాలన గత పదివేలలో కొనసాగిందని, పదేళ్లలో కబ్జాలపై దృష్టి పెట్టారే తప్ప అభివృద్ధిపై పెట్టలేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన సాగునీటి కాలువలకు బొక్కలు పెట్టి తామే నీరు తెచ్చామని పేర్లు మార్చుకొని తిరిగినంత మాత్రాన అది సార్థకం అయిపోదని ఎమ్మెల్యే దూషించారు. కాంగ్రెస్ సర్కార్ పాలనపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై అనునిత్యం విమర్శలు చేసే కేటీఆర్ కు ఎమ్మెల్యే నేరుగా సవాల్ విసిరారు. వనపర్తి నియోజకవర్గానికి నేను ఎమ్మెల్యే ఎలాగో కేటీఆర్ కూడా ఎమ్మెల్యే లేనని ఎమ్మెల్యే స్థాయి నాయకుడికి ముఖ్యమంత్రి సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా తాము సిద్ధంగా ఉన్నామని ఎక్కడికైనా వస్తామని ఎమ్మెల్యే కేటీఆర్ కు నేరుగా సవాల్ విసిరారు. నేటి ఇందిరమ్మ రాజ్యంలో మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే మహిళలకు వడ్డీ లేని రుణాలు, మహిళా సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులుగా నియమించి ప్రధానోపాధ్యాయులకు సైతం హాజరు తీసుకునే పవర్ మహిళలకు ఇచ్చింది నేటి రేవంత్ సర్కార్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా పౌర శాఖ అధికారులు విశ్వనాథ్, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఘన్పూర్ సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి, క్యామరాజు, వెంకట్రావు, మండలాధ్యక్షుడు విజయ్ కుమార్, రమేష్, పెద్దమందడి మండలానికి చెందిన వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వనపర్తి మండల పట్టణ నాయకులు మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మైనార్టీ నాయకులు రహీం, వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ అధ్యక్షులు మహేష్, పట్టణ మాజీ కౌన్సిలర్లు సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఆయా మండలాల తాసిల్దారులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు అలంపూర్ కి మంత్రులు రాక



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 30: గద్వాల కేంద్రంలో విలేకరుల సమావేశంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ 31వ తారీఖున అలంపూర్ కి మంత్రులు రాక జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయానికి రాష్ట్ర మంత్రులు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పశుసంవర్ధ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఎస్ ఏ సంపత్ కుమార్,దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామేయర్.దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు వస్తున్నారు అనితెలియజేశారు.ఉదయం 10 గంటలకు జోగులాంబ దేవాలయంలో కళ్యాణ మహోత్సవం,అనంతరం ప్రసాద్ స్కీం క్రింద నిర్మాణం చేపట్టిన భవనం ను ప్రారంభం చేయనున్నారు.అలంపూర్ చౌరస్తాలోని ఫంక్షన్ హాల్ లో మహిళలకు చెక్కుల పంపిణీ రేషన్ కార్డులు పంపిణీ అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి కార్యక్రమం ఉంటుంది.ఈ కార్యక్రమంలో ఇద్దరు మంత్రులు పాల్గొంటారు కనుక కాంగ్రెస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా కార్యకర్తలు నాయకులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ తెలిపారు.

## కల్వకుర్తిలో విషాదం.. ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి



**కల్వకుర్తి,జులై 30 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామ సమీపంలో జరిగిన ఓ ప్రమాదంలో ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందాడు. స్థానికుల వివరాలు.. తర్నికల్ కు చెందిన దేరంగుల వెంకటయ్య (45) గ్రామం నుంచి కల్వకుర్తి వైపు ట్రాక్టర్ నడుపుకుంటూ వస్తుండగా అదుపుతప్పి బోల్తా పడింది. తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# ఆత్మకూరు మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన నర్వ నాయకులు


ఉపాధ్యక్షులుగా కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా

నెట్టెంపాడు వెంకటయ్య, నరేష్ ప్రమాణ స్వీకారోత్సవం



**నర్వ జులై 30 ( ప్రజా జ్యోతి )** వనపర్తి జిల్లా ఆత్మకూరు వ్యవసాయ మార్కెటింగ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి, బుధవారం నాడు మండల కేంద్రం నుండి భారీ ఎత్తున ప్రత్యేక వా వాహనాలలో తరలి వెళ్లారు, ఆత్మకూరు వ్యవసాయ మార్కెటింగ్ నూతన కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా నర్వ మండల కేంద్రానికి చెందిన దంతర పల్లి కృష్ణారెడ్డికి, డైరెక్టర్లుగా పాతర చెడు గ్రామానికి చెందిన నెట్టెంపాడు వెంకటయ్య, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నరేష్, లకు చోటుదక్కడంతో ఆయన అనుచర బృందం, మిత్రులు, కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు, ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు, ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్, శ్రీనివాసరెడ్డి జగన్మోహన్ రెడ్డి, జగదభిరామరెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి శరణప్ప, రవీందర్ రెడ్డి, యాదవ సంఘం గ్రామ అధ్యక్షులు ఆయాలప్ప యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులు అశోక్ గౌడ్, ఎల్కే మహేష్, బోలుబండ వెంకటేష్, శ్రీనివాసరావు, కృష్ణయ్య, మిత్రులు బలరాం, ఆశన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**గద్వాల (ప్రజా జ్యోతి) జులై 30:**గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉమ్మడి పాలమూరు జిల్లా మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా యం.డి. రహిమతుల్లా ను జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, ధరూర్ రవి, అయ్యప్ప,అంజిరెడ్డి తదితరులు ఆత్మకూరు మార్కెట్ యార్డ్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.